యాస్పిరేషన్ బ్లాక్‌ఫెలో ఉద్యోగాలకు 12న రెండో విడత ఇంటర్వ్యూలు

- జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి -పాడేరు : నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాక్‌ఫెలో ఉద్యోగాలకు ఈనెల 12న రెండో విడత ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మంగళవారం వెల్లడించారు. ఈ నెల 12న రంపచోడవరం ఐటిడిఎ కార్యాలయంలో మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామన్నారు. రెండో విడత ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను జిల్లా కలెక్టర్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చామన్నారు. సిపిఓ కార్యాలయం నోటీస్ బోర్డులో 19 మంది అభ్యర్థుల జాబితాను ప్రదర్శించినట్లు తెలిపారు. రెండవ విడత అర్హత సాధించిన అభ్యర్థులకు వ్యక్తిగతంగా సమాచారం అందిస్తామన్నారు. అభ్యర్థులు గమనించి ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

తప్పని డోలీ మోతలు

ఆరు కిలోమీటర్లు కొండమార్గంలో ఆసుపత్రికి... ఆవేదన చెందుతున్న మన్యవాసులు

యువతిని డోలిలో మోసుకెళుతున్న కుటుంబసభ్యులు, గ్రామస్తులు

ప్రజాశక్తి -పెదబయలు రూరల్ : మండలంలోని అది మారుమూల ఇంజరి పంచాయతీ, సాలెబులు గ్రామానికి చెందిన, గొల్లోరి. ప్రిస్కిల అనే పాతికేళ్ల యువతి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, సరైన వైద్యం అందక నీరసించిపోయి, నడవలేని స్థితిలో ఉండటంతో విషయం తెలుసుకున్న స్థానిక యువనస్తులు తీవ్రమైన అనారోగ్యం పాలైనిరసించి నడవలేని స్థితిలో విసమయంగా ఉండటం ఆశ కార్యకర్త జానకమ్మ బాధితురాలి తండ్రి, మరికొందరు గ్రామస్తుల సాయంతో డోలీ సాయంతో ఆసుపత్రికి తీసుకొచ్చింది. సాలెబుల గ్రామం నుంచి జక్కం గ్రామం వరకు ఆరు కిలోమీటర్ల పైగా దూరాన్ని కొండమార్గంలో రగ్గుతో కట్టిన డోలిలో మోసుకొచ్చిన గ్రామస్తులు, అక్కడ నుంచి ఆసుపత్రికి తరలించారు. బాధిత యువతిని గ్రామానికి, వరకులు దాటుకుంటూ అడవిమార్గంలో మోసుకుని రావడానికి నానా ఇబ్బంది పడ్డామని డోలిమోసిన వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యమొస్తే, అడవుల్లో, గ్రామాల్లో చావాల్సిందేనా? ఇప్పటికైనా మారుమూల గ్రామాలకు రహదారి, రవాణ సౌకర్యాలను కలిపించాలని వేడుకుంటున్నారు. కనీసం మట్టిరోడ్డు వేసినా, డోలీలోనైనా ఈజీగా మోసుకురావడానికి వీలుంటుందని అంటున్నారు.

ఐటిడిఎ వర్కర్స్ రెగ్యులరైజేషన్‌కు పోరాటం

మాట్లాడుతున్న సిఐటియు నేత ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి- అరకులోయ :పాడేరు ఐటిడిఏలో పనిచేస్తున్న దినసరి, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్‌కు ఐక్యపోరాటం అవసరమని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు.మంగళవారం ఐటిడిఎ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అరకు గిరిజన సంఘం భవనంలో సీనియర్ నాయకుడు రాజు అధ్యక్షతన జిల్లా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఐటిడిఎ మ్యూజియం, హెచ్‌ఎంటిని, పద్మాపురం గార్డెన్, ఇతర విభాగాల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులంతా అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారన్నారు. వీరికి కనీస వేతనం రూ.26వేలు చెల్లింపుతోపాటు పిఎఫ్, ఇఎస్ఐ, జాబీయ, ఇతర్రా సెలవులన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్‌లో ఏటా కోట్లలో ఆదాయం వస్తున్నా, కార్మికులకు చట్ట ప్రకారం కనీస వేతనం, ఇతర సౌకర్యాలు కల్పించకపోవడం దారుణమన్నారు. తక్షణమే సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కార్మికులందరినీ రెగ్యులర్ చేసేందుకు ఐటిడిఎ పిఒలు కృషి చేయాలని కోరారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు దాడి రాజు, రాంబాబు, బుంద, అప్పలస్వామి, గురు పాల్గొన్నారు.

విద్యాబోధనలో నిర్లక్ష్యంపై ఆగ్రహం

పాఠశాలల సందర్శనలో గిరిజన సంక్షేమ డైరెక్టర్ మురళి

విద్యార్థినులతో మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ మురళి

ప్రజాశక్తి -అనంతగిరి : క్రమశిక్షణతో కూడిన విద్యాబోధనలో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులపై గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జెవి.మురళి మండిపడ్డారు మంగళవారం మండలంలో పర్యటించిన ఆయన, ముందుగా బాలికల పాఠశాల-2ను సందర్శించి పాఠశాల పరిశుభ్రత ఉపాధ్యాయుల పనితీరుపై ఆడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతో పాటు పాఠశాల పరిశుభ్రతలో నిర్లక్ష్యం వహించిన పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతరం పది తరగతి విద్యార్థులకు గణిత. ఇంగ్లీష్ పాఠాలను చదివించారు. విద్యార్థులు సరైన సమాధానం చెప్పక పోవడంతో సంబంధిత సబ్జెక్టు టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల జీతాలు తీసుకుంటూ, విధి నిర్వహణ, విద్యాబోధనలో నిర్లక్ష్యం ఎంతమాత్రం సమర్థనీయం కాదని, గిరిజన పేద పిల్లల భవిష్యత్తో ఆటలాడుకోవద్దని మండిపడ్డారు. టెన్త్ విద్యార్థులకు భాగహారాలు చేయడం, ఇంగ్లిష్ పదాలను ఉచ్చరించడంలో కూడా ఉంటే, రేపు వారి భవిష్యత్ ఏంటని ప్రశ్నించారు. ఏజెన్సీలోని అన్ని పాఠశాలలను సందర్శించి, విద్యాబోధన, పాఠశాల నిర్వహణపై సమగ్ర పరిశీలన చేస్తానని, లోపాలుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

విద్యార్థుల త్రైమాసిక, అర్థసంవత్సర పరీక్షల ఫలితాలను పూర్తి వివరాలతో తమ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. దీనిపై దృష్టి పెట్టాలని ఐటిడిఎ పిఒ, గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్‌ను ఆదేశించారు. ఉపాధ్యాయుల బోధన విధానంలపై హెచ్‌ఎంలు దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం స్థానిక సచివాలయ సందర్శించి సిబ్బంది పనితీరు పట్టికలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు కార్యక్రమంలో ఐటిడిఎ పిఒ వి.అభిషేక్, డిడి జయచెంద్ర, ఐటిడిఎ ఎఒలు జోసెఫ్, డిఎం సింహచలం, ఎంపిడిఒ హర్షిత్‌రాజు, ఎంఇఒ వెంకటరమణ, హెచ్‌ఎం బి. మంగ, ఆర్ఐ శంకరరావు పాల్గొన్నారు

వివిఎల సమస్యల పరిష్కారానికి

36గంటల మహాధర్నా

ఐటిడిఎ ఎదుట బైఠాయింపు, వంటావార్పునిరసన

ఆదివాసీ గిరిజన సంఘం, సిఐటియు సంఘీభావం

పాడేరు ఐటిడిఎ వద్ద నిరసనలో వెలుగు విఒఎలు

ప్రజాశక్తి -పాడేరు : దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వెలుగు విఒఎలు మంగళవారం ఐటిడిఎ ఎదుట 36గంటల నిరవధిక దీక్షలకు పూనుకున్నారు. మంగళవారం ఐటిడిఎ ఎదుట ధర్నా, మధ్యాహ్నం వంటావార్పు ఆందోళన చేపట్టారు. అక్కడే కూర్చుని సహపంక్తి భోజనాలు చేశారు. ఏజెన్సీలోని11 మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన విఒఎలు ఐటిడిఎ వద్ద ఆందోళన శిబిరంలో బైఠాయింపు జరిపారు. మహిళా విఒఎలు లు అధిక సంఖ్యలో యూనిఫామ్ లు ధరించి ఆందోళనకు సిద్ధమై వచ్చారు. వివోఎల ఐక్యత వర్ధిల్లాలని, ప్రభుత్వం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కాల పరిమితి సర్కులర్ రద్దు చేయాలని. వేతనాలు పెంచాలని పెద్ద పెట్టున నినాదాలు సాగించారు. విఒలంతా. రాత్రి శిబిరంలోనే ఉండి తమ ఆందోళన కొనసాగించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ పోతురాజు మాట్లాడుతూ, విఒఎల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం తగదన్నారు. చిరుద్యోగులపై శీతకన్ను వేస్తే వాటి పర్యావసనాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.ఎపి వెలుగు విఒఎల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ భాను, ఎల్‌బి రాజ్‌కుమార్ మాట్లాడుతూ, తమ ఉపాధిని హరించే మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దుచేసి, అందరినీ రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామసమాఖ్యల విలీనంతో ఉపాధి కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. హెచ్‌ఆర్‌సి పాలసీ అమలు, రూ.పది లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ సదుపాయం, మహిళామార్టుల సరకుల విక్రయాల టార్గెట్‌లను అప్పగించరాని, అన్ని రకాల బకాయిల చెల్లింపు, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరసనలో 11 మండలాల విఒఎల సంఘ నాయకులు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

పాడేరులో సిఐటియు ఆధ్వర్యాన విఒఎల వంటావార్పు

విఒఎల సమస్యలపై 36 గంటల ధర్నా ప్రారంభం

రంపచోడవరం : వెలుగు యానిమేటర్స్ (విఒఎ) సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపి విఒఎల సంఘం పిలుపు మేరకు రంపచోడవరం ఐటిడిఎ వద్ద 36 గంటల మహాధర్నా, వంటా వార్పు కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకుండా వివోఏల సమస్యలు పరిష్కారం చేయకుండా నాలుగు సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. రాబోయేది ఎన్నికల కాలమేనని, ముఖ్యమంత్రి ఆ విషయం గుర్తుపెట్టుకోవాలని, లేకుంటే వైసిపి ప్రభుత్వానికి వివోఏలందరూ తగిన బుద్ది చెప్పటానికి వెనకాడబోరని హెచ్చరించారు. విఓఏల పట్ల అధికార పార్టీ నాయకుల వేధింపులు ఎక్కువయ్యాయని, రంపచోడవరం మండలం ఎర్రంపాలెం విఓఏ వెంకటలక్ష్మిని రాజకీయ ప్రలోబాలతో ఆ క్లస్టర్ సిసి, ఏపీఎం చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుకోవటానికి విధుల్లోనుంచి తొలగించడం జరిగిందని తెలిపారు. వెంకటలక్ష్మిని వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.10 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆదివాసీ గిరిజన సంఘం మద్దతు

విఒఎల ఆందోళనకు ఎపి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఇ.సిరిమల్లి రెడ్డి మద్దతు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటం ఒకటే మార్గమని, కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.

రంపచోడవరం ఐటిడిఎ వద్ద మహాధర్నాలో వెలుగు విఒఎలు

'ఆదివాసీ అరణ్య ఘోష'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చింతూరు

ఈ నెల 15న రంపచోడవరంలో జరుగు ఆదివాసీ అరణ్య ఘోష బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్ పిలుపునిచ్చారు. చింతూరు సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఆదివాసీ అరణ్య ఘోష బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెలించాలని, ఆదివాసీలు సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ఏజెన్సీలోని ఆదివాసీల పట్ల, వారి హక్కుల పట్ల వివక్ష చూపుతున్నాయని విమర్శించారు. 15న బహిరంగ సభలో సిపిఎం జాతీయ నాయకులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ప్రసంగిస్తారని తెలిపారు. సమావేశంలో మండల నాయకులు మల్లం సుబ్బమ్మ, మురం రంగమ్మ, పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, మొట్టం రాజయ్య, మడకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

కూనవరం : ఆదివాసీ అరణ్య ఘోష పేరుతో ఈ నెల 15న సిపిఎం ఆధ్వర్యాన రంపచోడవరంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ రంపచోడవరం జిల్లా కేంద్రంగా మరో ఏజెన్సీ జిల్లాను ఏర్పాటు చేయాలని, పోలవరం నిర్వాసితులందరికీ 2013 చట్ట ప్రకారం ఇవ్వాలని పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలవరం విలీన మండలాల గిరిజనుల సమస్యలను తీర్చటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పూర్తిగా విఫలం చెందాయన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రంపచోడవరం, చింతూరు, పోలవరం ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని, తాగటానికి నీరు, విద్య, వైద్యం వంటి సౌకర్యాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలని, గిరిజన గ్రామాల్లో రోడ్లు, మంచినీటి వంటి మౌలిక సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ దవాఖానాలలో డాక్టర్లను, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. పైసమస్యల పరిష్కారానికై 15న జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నాగమణి వెంకమ్మ, సిపిఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, నాయకులు తాళ్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

గిరిజన చట్టాలపై అవగాహన అవసరం

ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

ప్రజాశక్తి-రంపచోడవరం

ఏజెన్సీలోని గిరిజన చట్టాలపై గిరిజనులు అవగాహన చేసుకోవాలని, తెలిసిన వారు మిగిలిన వారికి అవగాహన కల్పించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే అన్నారు. స్థానిక ఐటిడిఏ సమావేశ మందిరంలో రాష్ట్ర సిఐడి అడిషనల్ డీజీపీ ఎన్.సంజయ్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, చట్టాలపై గిరిజనులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ ఏజెన్సీలో ఎస్సీ ఎస్టీ కేసులు ఎక్కడైనా జరిగితే తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. షెడ్యూల్ ప్రాంతాల్లోని గిరిజనుల కోసం ప్రత్యేకంగా కొన్ని యాక్ట్‌లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం చేశాయని, వాటిని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు 1989లో వచ్చిందని, 2018లో దానికి అమెండ్మెంట్ చేయడం జరిగిందని చెప్పారు. గ్రామ సచివాలయాల మహిళా పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రంపచోడవరం ఎఎస్‌పి జగదీశ్ ఆడహళ్లి మాట్లాడుతూ కొంతమంది అమాయక గిరిజనులతో పాల్స్ కేసులు పెట్టమని ఒడ్తిడి వచ్చినప్పుడు కొంత జాగ్రత్త పాటించాలని సూచించారు. సిఐడి అడిషనల్ ఎస్పీ సురేష్ మాట్లాడుతూ చట్టాలను అమలు చేసే బాధ్యత సంబంధిత శాఖలపై ఉంటుందని చెప్పారు. సిఐడి అడిషనల్ ఎస్పీ కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పరిష్కారం కొరకు డీఎస్పీ స్థాయి అధికారిని రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీ కేసులు నమోదయిన వెంటనే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సిఐడి డీఎస్పీ పెంటారావు, గిరిజన సంఘ నాయకులు వెదుళ్ళ లచ్చిరెడ్డి, గొర్లె చిన్న నారాయణరావు మాట్లాడారు. అనంతరం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై ఆన్లైన్ ఎగ్జామ్ ద్వారా ఎక్కువ మార్కులతో మొదటి ర్యాంక్ సాధించిన గొర్లె నిశాంత్, మరొక ముగ్గురికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు జి.రవికుమార్. జివివి సత్యనారాయణ, నరసింహారావు, సురేష్ బాబు, ఎస్ఐలు మోహనరావు, జేమ్స్, కేఎస్ఎల్ గాయత్రి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, గిరిజన సంఘ నాయకులు, గిరిజన యువతీ యువకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

టీచర్‌ను నియమించాలని రోడ్డెక్కిన విద్యార్థులు

భద్రాచలం - కూనవరం రహదారిపై బైఠాయింపు

ప్రజాశక్తి-ఎటపాక

తమ పాఠశాలకు గణితం ఉపాధ్యాయుడిని నియమించాలని కోరుతూ మండలంలోని నందిగామ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం భద్రాచలం -కూనవరం రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. నందిగామ ఉన్నత పాఠశాలలో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు మొత్తం 131 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలలో గణితం బోధించే ఉపాధ్యాయుడు ఇటీవల బదిలీపై వెళ్లిపోగా ఆయన స్థానంలో మరో టీచర్‌ను ప్రభుత్వ నియమించలేదు. ఈ విషయంపై పలుమార్లు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో గణితం బోధించే ఉపాధ్యాయులు లేకపోవడంతో సిలబస్ పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మంగళవారం ఉదయం పాఠశాల ఎదురుగా భద్రాచలం- కూనవరం రహదారిపై బైఠాయించారు. 'మా స్కూల్‌కి గణితం టీచర్ నియమించాలి' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళనలతో స్పందించిన విద్యాశాఖ అధికారులు గణితం బోధనకు వేరే పాఠశాల నుండి ఉపాధ్యాయుని పంపిస్తున్నట్టు పాఠశాల పేరెంట్స్ కమిటీకి తెలిపారు. దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న ఎటిడబ్ల్యుఒ

విద్యార్థుల చేత వెట్టిచాకిరీపై విచారణ

ప్రజాశక్తి -సీలేరు

జీకే.వీధి మండలం దారకొండ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల చేత వెట్టి చాకిరీ చేయించడంపై ఎటిడబ్ల్యుఒ జయనాగలక్ష్మి మంగళవారం పాఠశాలలో విచారణ చేపట్టారు. ఈ పాఠశాలలో విద్యార్థుల చేత గ్యాస్ బండలు, బియ్యం బస్తాలు మోయించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ పిఒ అభిషేక్ స్పందించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని ఎటిడబ్ల్యుఒ జయనాగలక్ష్మిని వారు ఆదేశించారు. దీంతో ఎటిడబ్ల్యుఒ మంగళవారం పాఠశాలకు వచ్చి మొదట విద్యార్థులతో సమావేశమయ్యారు. పాఠశాలలో పనులు ఎవరు చేయిస్తున్నారు? మీరు ఎందుకు అటువంటి పనులు చేస్తున్నారు? వంటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. దీనికి విద్యార్థులు స్పందిస్తూ ఆగస్టు నెలలో గ్యాస్ బండలు, బియ్యం బస్తా పాఠశాల ఆవరణలో ఉంటే తాము వంట రూమ్‌కి చేర్చడం వాస్తవమేనని ఎటిడబ్ల్యుఒ దృష్టికి తీసుకొచ్చారు. మోనూ, ఇతర సమస్యలపైనా ఆమె ఆరా తీశారు.

అనంతరం దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు, గాలికొండ ఎంపీటీసీ అంపరంగి బుజ్జిబాబు, దామనాపల్లి సర్పంచ్ కుంజేటి రామకృష్ణ, వైసిపి బీసీ సెల్ అధ్యక్షుడు బుజ్జి, గిరిజన సంఘ నాయకులు మార్కు రాజు, మాజీ ఎంపీటీసీ పోతురాజు గోవిందు, సిపిఐ నాయకులు సుంకర విష్ణుమూర్తి తదితరుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమచందర్, వార్డెన్ మహేష్, పాఠశాల సిబ్బందితో ఎటిడబ్ల్యుఒ జయ నాగలక్ష్మి విచారణ చేపట్టారు. విద్యార్థుల చేత వెట్టి చాకిరీ చేయించింది ఎవరు? సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేసింది ఎవరు? అనే విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా హెచ్‌ఎం, వార్డెన్, ఉపాధ్యాయులు, వంట కుక్‌లు సమన్వయంతో పని చేయాలని, విద్యార్థుల చేత పనులు చేయిస్తే క్షమించేది లేదని హెచ్చరించారు. ఈ విషయంపై ఎటిడబ్ల్యుఒ జయ నాగలక్ష్మిని ప్రజాశక్తి వివరణ కోరగా జరిగిన సంఘటనపై విడివిడిగా మాట్లాడి విచారణ చేశామని, తుది నివేదిక జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఒకు అందజేస్తానని చెప్పారు. అయితే విద్యార్థుల చేత వెట్టి చాకిరీ చేయించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో రావడానికి వంట కుక్ జగదీష్ కారణమని ప్రధానోపాధ్యాయులు హేమ చందర్ చెప్పడం కొశమెరుపు. ఈ కార్యక్రమంలో మల్లు దొర, దుప్పిలివాడ మాజీ సర్పంచ్ అల్లంకి రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జీవన కృష్ణ, ఉపాధ్యక్షులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వచ్చింది పనులు చేయడానికి కాదు

మిమ్మలను తల్లిదండ్రులు పాఠశాలకు పంపించింది ఇక్కడ పనులు చేయడానికి కాదని, బాగా చదువుకొని ఉన్నత స్థితిలో వెళ్తారని పంపించారని అని గాలికొండ ఎంపీటీసీ అంపరంగి బుజ్జిబాబు విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులు, పలు పార్టీలు, సంఘాల నాయకులు విద్యార్థులతో సమావేశమై మాట్లాడారు. ఉన్నత చదువులు చదవాలని తల్లిదండ్రులు ఆశలు పెట్టుకుని పాఠశాలకు పంపితే ఇటువంటి పనులు చేయించడం వల్ల ప్రమాదవస్తు ఏమైనా జరిగితే దానికి బాధ్యత ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ వహిస్తారా? అని ప్రశ్నించారు. ఇకముందు ఇటువంటి పనులకు స్వస్తి పలకాలని సూచించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అల్లూరి యువజన సంఘం సభ్యులుగా చేరండి

ప్రజాశక్తి -అడ్డతీగల

జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘంలో సభ్యులుగా చేరాలని సంఘం జాతీయ కార్యదర్శి రామన శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సంఘం రంపచోడవరం డివిజన్ మహాసభ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సంఘం సభ్యులుగా ఏ పార్టీకి చెందిన వారైనా చేరవచ్చని, అల్లూరి సీతారామరాజు, గిరిజన యోధుల చరిత్రలకు కట్టుబడి సమాజ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని, సభ్యత్వ రుసుము రూ.100 చెల్లించాలని, మూడేళ్ల వరకు ఈ సభ్యత్వం వర్తిస్తుందని చెప్పారు. వివరాలకు రామన శ్రీనివాస్, (సెల్ నెంబర్ 9441142914), సిహెచ్.సుబ్బారావు (9441327531)లను సంప్రదించాలని సూచించారు. సభ్యత్వ రుసుము ఫోన్ పే ద్వారా చెల్లించవచ్చని తెలిపారు.

దీక్షల్లో మాట్లాడుతున్న దొన్నుదొర

చంద్రబాబుకు ప్రజలే అండ

- టిడిపి ఎస్‌టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర

ప్రజాశక్తి -అరకులోయ రూరల్: అక్రమ అరెస్టుతో జైలుపాలైన టిడిపి అధినేత చంద్రబాబును రాష్ట్ర ప్రజలంతా అండగా ఉన్నారని ఆ పార్టీ ఎస్‌టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ చేపట్టిన దీక్షలో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సిఎం జగన్ అరాచక పాలన, కక్షసాధింపు, నియంతృత్వ ధోరణులను ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. సైకో జగన్ రాక్షస పాలనపై సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపడం ఖాయమన్నారు కార్యక్రమంలో పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, మాదల సర్పంచ్ వంతాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సోమెల ఒనాది, కిల్లో జగన్ కుమార్, మాజీ ఎంపిటిసిలు స్వాభి దొన్ను, కిల్లో కుమార్, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బూర్జలక్ష్మి, యూనిట్ ఇన్‌ఛార్జి కొర్రా నీరజ, క్లస్టర్ ఇంచార్జ్ నిర్మల, సివేరి ఇచ్చావతి, వైస్ సర్పంచ్ శెట్టి నిర్మల, వార్డు సభ్యులు కిల్లో నాగరాజు పాల్గొన్నారు.

28వ రోజుకు టిడిపి రిలే నిరాహార దీక్షలు

రంపచోడవరం : టిడిపి అధినేత చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ 'బాబు కోసం మేము సైతం' అంటూ టిడిపి రంపచోడవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి వంతల రాజేశ్వరి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి క్యాంపు కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 28వ రోజుకు చేరాయి. మంగళవారం నాటి దీక్షలను మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు కార్యకర్తలకు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేసి నెలరోజులు కావస్తున్నా నేటికీ ఆధారాల కోసం వాయిదాలు వేస్తున్నారని, సాక్ష్యాలు పక్కాగా ఉన్నప్పుడు వాయిదాలు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కారం సురేష్ బాబు, పెంటపాటి అనంత మోహన్, జెవన్ నగేష్, కారం సింహాచలం, తీగల ప్రభ, తైలం గంగాధర్, అడబాల బాపిరాజు, కొండపల్లి వెంకటలక్ష్మి, వండెల అబ్బులు, బొగ్గుల లక్ష్మి, వలల మంగయ్య, వలసేన నాయకులు వెంకన్న, వై.నిరంజనీదేవి, గునపర్తి ఏసురత్నం, కొండపల్లి అబ్బులు పాల్గొన్నారు.

మరణించిన దుక్కిటెద్దుతో రైతు సోమన్న

అనారోగ్యంతో దుక్కిటెద్దు మృతి

ప్రజాశక్తి -హుకుంపేట: మండలంలోని తీగల వలస పంచాయతీ గరుడాపల్లి గ్రామానికి చెందిన కీముడు సోమన్న అనే గిరిజన రైతు దుక్కిటెద్దు మృత్యువాత పడింది. సాగుకు ఆధారంగా ఉన్న సుమారు రూ.45 విలువైన దుక్కిటెద్దు మరణంతో రైతు ఆవేదన చెందుతున్నాడు. కాగా కొద్దిరోజులుగా ఎద్దు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక వెటర్నరీ వైద్యునికి చెప్పినా పట్టించుకోలేదని, సోమవారం డ్యూటీకి వచ్చిన డాక్టర్‌కు చెప్పడంతో వచ్చి వైద్యం చేసినప్పటికీ, అప్పటికే ఆరోగ్యం విషమించడంతో మృత్యువాత పడిందని ఆవేదన చెందుతున్నారు. పశువుకు బీమా లేకపోవడంతో ఆర్థికంగా నష్టపోవడంతోపాటు వ్యవసాయాధారం కోల్పోయానని రైతు కీముడు సోమన్న ఆవేదన చెందుతున్నాడు. ప్రభుత్వపరంగా ఐటిడిఎ ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

ఏజెన్సీలో అభివృద్ధి పనులు పూర్తి చేయండి

ప్రజాశక్తి - పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఏజెన్సీలో గత మూడేళ్లలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జెవి.మురళి ఆదేశించారు. పాడేరు ఏజెన్సీ పర్యటనలో భాగంగా మంగళవారం ఐటిడిఎ కాన్ఫరెన్స్ హాల్‌లో డివిజన్ స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులను సక్రమంగా ఖర్చు చేయాలన్నారు. అవసరమైతే అదనపు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వీడాలన్నారు. నైపుణ్య శిక్షణ రూ.40 కోట్లతో ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. గోకులం నిర్మాణాలను, మౌలిక సదుపాయాలు కల్పన పనులను వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. 8 వేల అటవీ హక్కు పత్రాల లబ్దిదారుల వివరాలను గిరిభూమి పోర్టల్‌లో నమోదు చేసి రైతు భరోసా అందేలా చూడాలన్నారు. బర్డ్ వెయిటింగ్ హాల్స్ నిర్మాణంపై ఫిర్యాదులు వస్తున్నాయని, వాటి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సికిల్ సెల్ ఎనీమియా నిర్ధారణ పరీక్షలకు అవసరమైన యంత్ర పరికరాలకు నిధులు విడుదల చేస్తామన్నారు. కాఫీ రేట్లు పెంచామని, ధరలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో పాడేరు ఐటిడిఎ పిఒ వి.అభిషేక్, అధికారులు వివిఎస్.ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, ఐ.కొండలరావు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మురళి

ఆరోగ్యాంధ్రే లక్ష్యం

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో వక్తలు

ఆరోగ్య సురక్ష శిబిరంలో అంగన్‌వాడీలు ఏర్పాటుచేసిన పౌష్టికాహారం

ప్రజాశక్తి-యంత్రాంగం

చింతపల్లి : ఆరోగ్యాంధ్రే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు.మంగళావరం బెన్నవరం ఎంపియుసి స్కూల్‌లో నిర్వహించిన వైద్యశిబిరంలో 200 మందికి వైద్యసేవలు అందించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. అంగన్వాడీ లబ్ధిదారులకు బాలామృతం కిట్లను పంపిణీ చేశారు వైద్య శిబిరంలో డాక్టర్ లక్ష్మీకాంత్, డాక్టర్ రమణబాబు, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ జగదీష్ పాల్గొని వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బచ్చెల సన్యాసమ్మ, ఎంపిటిసి గెమ్మెలి సోని, వైస్ సర్పంచ్ గెమ్మిలి నాగేశ్వరరావు, జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, ఎంపిపి కోరపు అనుషా దేవి, వైసిపి నేతలు బచ్చెల బొజ్జన్న దొర, మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి, జెసిఎస్ మండల కన్వీనర్ పాంగి గుణబాబు, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, కోఆప్షన్ సభ్యులు నాజర్ వలీ, చింతపల్లి ఎంపిటిసిలు పద్మ, జయలక్ష్మి, తాజంగి వైస్ సర్పంచ్ గెమ్మిలి రవి, కురసా తిరుపతి, జల్లి రవి, బచ్చెల రమణమ్మ, తాంబేలి వినోద్ కుమార్, తమ్మెంగుల సర్పంచ్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని తీగలవలస పంచాయతీ కామయ్యపేట ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని జెడ్‌పిటిసి రేగం మత్స్యలింగం ప్రారంభించారు. గ్రామాల్లో గుర్తించిన రోగులకు స్థానికంగానే స్పెషలిస్ట్ సేవలు అందించడంతోపాటు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీలోకార్పొరేట్ వైద్యానికి రిఫర్ చేసి అందిస్తారన్నారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాంగి బేసు, ఎంపిటిసి కొర్రా నాగరాజు, ఎంపిడిఒ అర్ వెంకటరావు, డా. అనూష, జనరల్ పిజీషియన్ డా.జి.రవికుమార్, ఆర్థోపెడిక్, డా. గైనికాలాజిస్ట్, డా. ప్రవీణ్, మాజీ ఎంపిటిసి రామారావు, ఉపాధి ఇసి వెంకటేశ్వర్లు, ఇఒపిఆర్‌డి అశోక్, నర్సింగరావు, సెక్రటరీ సాగర్.ఆర్ఐ. సీతమ్మ,సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

పెదబయలు : మండలంలో పెడికోడాపల్లి పంచాయతీ కేంద్రంలో జగనన్న సురక్ష వైద్యశిబిరంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొన్నారు. 615 మందికి వైద్యసేవలు అందించినట్లు ఎంపిడిఒ ఎల్ పూర్ణయ్య తెలిపారు. 160 మంది పురుషులు, 455 మంది మహిళలు, 27 మంది పిల్లలు శిబిరానికి రాగా, వీరిలో 13 మందిని జిల్లా ఆసుపత్రికి మెరుగైన వైద్యానికి రిఫర్ చేశారు. ఉపసర్పంచ్ బట్టి అప్పారావు పాల్గొన్నారు

విఆర్.పురం : ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను అన్ని గ్రామాలలో మరింత విస్తృతంగా, నిరంతరాయంగా నిర్వహించాలని ఎంపీపీ కారం లక్ష్మి అన్నారు. మండలంలోని రామవరం పంచాయతీ పరిధి సోమలగూడెం ఆశ్రమ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళవారం ఎంపిపి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రామవరం సర్పంచ్ కారం బుచ్చమ్మ, సచివాలయ కార్యదర్శి ఎస్ తాతారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీలేరు : జీకే వీధి మండలం దారకొండలో కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, తహశీల్దారు ప్రసాదరావు, సర్పంచి ఎం రాజు ప్రారంభించారు. అనంతరం అంగన్వాడీలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం వైద్య నిపుణులు ఆధ్వర్యంలో 296 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బాలింతలకు గర్భిణీలకు పూర్తిస్థాయిలో పోషకాహారం పై వైద్యులు హిమబిందు, నాగభూషణం, గౌతం, మేగనసాయి, ప్రసన్న కుమారి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సుంకర విష్ణుమూర్తి, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పెద్దేరు కాలువలో మృతదేహం

ప్రజాశక్తి- మాడుగుల రూరల్ : మండలంలోని వీరవిల్లి అగ్రహారం వద్ద పెద్దేరు కాలువలో యువకుడి మృతదేహం కలకలం రేపింది. మంగళవారం ఉదయం వీరవిల్లి అగ్రహారంవాసులు పెద్దేరు నదిలో మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి ఆరా తీశారు. మండలంలోని గొట్టివాడ అగ్రహారానికి చెందిన చీపురుపల్లి నాగేష్(28)గా గుర్తించారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -పాడేరు: మండలంలోని అయినాడ పంచాయతీ నేరోడ్లు గ్రామానికి రహదారి పనులకు మంగళవారం రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక.బుల్లిబాబు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు స్వస్తి పలకడమే వైసిపి ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రజా సంక్షేమంతో పాటూ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, వైసిపి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో వైసిపి ఎస్‌టి సెల్ జోనల్ ఇన్‌ఛార్జి కిముడు. విశ్వ, సీనియర్ నేతలు ఈశ్వరరావు, గంగరాజు, కక్కి, దూసురి. గంగరాజు పాల్గొన్నారు.

కొత్తపల్లి జలపాతం వద్ద ఎఎస్‌పి దిరాజ్

కొత్తపల్లి జలపాతాన్ని ఎఎస్‌పి సందర్శన

ప్రజాశక్తి -జి.మాడుగుల : మండలంలోని కొత్తపల్లి జలపాతాన్ని పాడేరు ఎఎస్‌పి దిరాజ్ మంగళవారం సందర్శించారు అక్కడ సిబ్బందితో మాట్లాడుతూ పర్యాటక సీజన్ మొదలవుతున్న తరుణంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గంజాయి అక్రమరవాణా, ఇతరత్రా చట్టవ్యతిరేక చర్యలపై నిఘాకు సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. అనుమానితులుఉంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్థానిక సిఐ సత్యనారాయణ ఉన్నారు.

రామలక్ష్మి కుటుంబాన్ని పరామర్శిస్తున్న శంకరరావు

ఎస్‌టి కమిషన్ చైర్మన్ పరామర్శ

ప్రజాశక్తి -అనంతగిరి : పితృవియోగం పొందిన ఎస్‌టి కమిషన్ సభ్యురాలు కొర్రారామలక్ష్మిని మంగళవారం ఎస్‌టి కమిషన్ చైర్మన్. శంకరరావు పరామర్శించారు. రామలక్ష్మి స్వగ్రామం ఎస్‌కోట మండలం భర్తపురం గ్రామానికి వెళ్లి, ఆమెతోపాటు కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు కార్యక్రమంలో సర్పంచ్ సుంకటేశ్వరరావు. ఎస్.కోట మాజీ ఎంపిపి అప్పారావు, సిరగం రాంబాబు పాల్గొన్నారు.

వికలాంగులకు చెక్కులు, కిట్లు పంపిణీ చేస్తున్న పిఒ సూరజ్ గనోరే

ఏజెన్సీ అభివృద్ధికి ఎన్‌జిఒలు ముందుకు రావాలి

ప్రజాశక్తి-రంపచోడవరం : ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ఉమా ఎడ్యుకేషన్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎస్వీ రెడ్డి ఆధ్వర్యంలో వికలాంగులకు చెక్కులు. వికలాంగుల చిన్నపిల్లలకు ఐదు రకాల న్యూట్రిషన్ కిట్లు పంపిణీ పిఒ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సమాజ ఆధార్ పునరావాస కేంద్రాల ద్వారా సంరక్షకుల కార్యక్రమం నుండి 50 మంది వికలాంగులకు ఉపాధి నిమిత్తం మూడు లక్షల రూపాయలు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఏజెన్సీలోని ఎంతమంది వికలాంగులు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీయగా రంపచోడవరం, గంగవరం, దేవిపట్టణం మండలాలలో సుమారు 900 మంది ఉన్నట్టు సంస్థ అధికారి యస్ఎ నాయుడు తెలిపారు. ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మి, వైద్యాధికారులు ఎ.రాంజీ, సిబ్బంది, వికలాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజేతగా నిలిచిన ఎఎస్ఆర్ జట్టు

ఫుట్‌బాల్ పోటీల్లో ఎఎస్ఆర్ జట్టు విజయం

ప్రజాశక్తి - చింతూరు : ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుకుమా జిల్లా కుంట తాలూకా కేంద్రంలో నిర్వహించిన ఫుల్‌బాల్ పోటీల్లో చింతూరుకు చెందిన అల్లూరి సీతారామరాజు జట్టు విజయం సాధించింది. ఫుట్‌బాల్ ఫైనల్‌లో ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన మూలకేసిపై అల్లూరి అసోసియేషన్ టీం గెలుపొందింది. ఈ సందర్భంగా విజేత జట్టును అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పూణ్యం కిరణ్, కార్యదర్శి వేఖ రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామల మురళి, పిడి ప్రసాద్ అభినందనలు తెలియజేశారు.

వైసిపికి బొగ్గు శ్యామ్ రాజీనామా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైసిపి దక్షిణ నియోజకవర్గం 39వ వార్డు నాయకుడు, పార్టీ మాజీ నగర కార్యదర్శి బొగ్గు శ్యామ్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. తన రాజీనామాను పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులకు పంపినట్టు మంగళవారం తెలిపారు. 2012 నుంచి వైసిపిలోనే ఉన్నానని, 2014, 2019 ఎన్నికల్లో, కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశానని చెప్పారు. కొన్ని కారణాల వల్ల పార్టీకి రాజీనామా చేయాల్సి వచ్చిందని, త్వరలో తన అనుచరులతో చర్చించి రాజకీయ భవితవ్యంపై నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.

కార్మిక సమస్యలపై ఐక్య పోరాటాలు

సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్

ప్రకాశక్తి-రాజవొమ్మంగి

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని రంగాల కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పిలుపునిచ్చారు. స్థానిక తాపీ మేస్త్రీల సమావేశ మందిరంలో సిఐటియు మండల విస్తృతస్థాయి సమావేశం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందన్నారు. గత ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు, కార్మికుల హక్కులు, చట్టాలు అమలు కోసం, సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, పనికి తగిన వేతనం తదితర డిమాండ్లపై శాంతియుత ధర్నాలు, ఆందోళనలు చేస్తున్న కార్మికులు, కార్మిక నాయకులపై అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు, అక్రమ కేసులు వంటి చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. కార్మికుల దెబ్బకు రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయమన్నారు. వివిధ రంగాల కార్మికుల సమస్యలు, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు వంటి వాటి పరిష్కారం కోసం ఈ నెల 15న రంపచోడవరంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.అచ్చారావు, పి.కిరణ్, సిహెచ్ రాంబాబు, కె వెంకటలక్ష్మి, లక్ష్మీశ్రీ, చంటమ్మ, సత్యవతి, చిన్ని కుమారి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్

విద్యాశాఖలో..

చిన్న ఉద్యోగులపై శీతకన్ను

సకాలంలో విడుదలకాని వేతనాలు ఆర్థిక ఇబ్బందుల్లో వందలాది మంది

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ పరిధిలో విధులు నిర్వర్తించే చిన్న ఉద్యోగులపై ప్రభుత్వం చిరు కన్నేసింది. ఈ ఏడాది జూన్ నుంచీ జీతాల్లేకుండా వారిని పస్తులతో ఎండగట్టి ఎన్నో వినతులు, ఆందోళనల తర్వాత ఈ నెల 8న ఒక్క నెల మాత్రమే వేతనాన్ని అకౌంట్లలో జమ చేసి చేతులు దులుపుకుంది. విద్యాశాఖ, సర్వశిక్షాభియాన్ పరిధిలో విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలో సుమారు 2500 మంది సర్కారు పనుల్లో నిమగ్నమైనా జీతాలకు మాత్రం వీరిని వెనక్కి పెట్టేస్తున్నారు. ఒక నెల ఆలస్యమైనా సర్దుకోవడానికి తమకేమీ రూ.వేలకు వేలు, లక్షలు జీతం రావడం లేదని వారంతా వాపోతున్నారు. మొత్తంగా చూస్తే జిల్లాలో ఎవ్వరికీ నెలనెలా జీతాలు సక్రమంగా పడడం లేదు. దీంతో వారంతా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.

ఎవరీ ఉద్యోగులు.. వీరు చేసే పనులేమిటి?

సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఎ) పరిధిలోగల మండల రిసోర్స్ పర్సన్స్ సెంటర్లలో పనిచేసే వారికైతే అసలే అరకొర జీతం. ఆపై చాకిరీ అంతకు అంత ఉంటోంది. వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక వారిపై విధుల భారం మరింతగా పెంచేసింది. ఎంఆర్‌సిలలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, అకౌంటెంట్, మెసెంజర్, సిఆర్‌పిలు అత్యధిక మంది విధుల్లో నిరంతరం ఉంటారు. విద్యాశాఖకు సంబంధించిన సమాచారమంతా వీరి ద్వారానే మండలాలు, జిల్లాలు, ఆయా గ్రామాల్లోగల ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు వెళ్తోంది. జెవికె, మధ్యాహ్న భోజన పథకం (ఎండిఎం), టెక్స్‌బుక్స్ పంపిణీ, ఆన్‌లైన్, బయోమెట్రిక్ పనులు, ప్రైవేట్ స్కూళ్ల పిల్లలు నమోదు, టీచర్ల సంఖ్య వగైరా ఇవన్నీ ఎంఆర్‌సిల ద్వారానే వెళ్తోంది. ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయాల సమాచారాన్ని యూ-డైస్ వంటి విధుల్లో భాగంగా ప్రతి స్కూల్‌కీ వీరే అందిస్తారు.

ధర్నా చేస్తున్న విద్యాశాఖ కింది స్థాయి ఉద్యోగులు (ఫైల్ ఫొటో)

వేధింపులు ఆపాలి

రాష్ట్రంలోని పలు ప్రభుత్వ శాఖల్లో జీతాలు పెంచి పిఆర్‌సి అమలు చేశారు. సర్వ శిక్షా అభియాన్‌లో మాత్రం జీతాలే సక్రమంగా ఇవ్వడం లేదు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వేధించడం ప్రభుత్వానికి తగని పని. కేంద్రం ఆరు నెలలకోసారి బడ్జెట్ ఇస్తోంది, రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ కలిపి వీరి జీతాలకివ్వాలి. కానీ ఇవ్వడం లేదు. ఉమ్మడి విశాఖ జిల్లాలో 2500 మంది ఎంఆర్‌సి సెంటర్లు, ప్రభుత్వ స్కూల్స్, కెజిబివిలో పనిచేసే వారున్నారు. వీరెవరికీ మూడు నెలలుగా జీతాల్లేవు. ఎలా బతుకుతారు.

బి.కాంతారావు, ఎపి సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచి

దుప్పిలివాడలో గ్రామసభ

ప్రజాశక్తి - సీలేరు : జీకే వీధి మండలం దుప్పిలివాడలో సర్పంచి కేలేబు కుమారి అధ్యక్షతన మంగళవారం గ్రామసభ జరిగింది. పంచాయతీకి సంబంధించిన జమా ఖర్చులను ప్రజలకు వివరించారు. పిటిజి గ్రామాల అభివృద్ధి, హామీ ఉపాధి పథకంలో పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పనులు కల్పన తదితర అంశాలపై విఆర్‌పిలు గురునాథ్, కొమ్ములు, టెక్నికల్ అసిస్టెంట్ చిన్నబ్బాయి చర్చించారు. వలస గెడ్డ, శాండుకోరి, రేవటిమడుగు, కొమ్ములు వాడ, గుంద్రుబయలు, కొత్త పాకలు, రాళ్లగడ్డ తదితర గ్రామాల్లో సిసి రోడ్లు వేయడానికి, రుషియగూడకు కల్వర్టు నిర్మాణంలో భాగంగా పైపులైన్ ఏర్పాటుకు తీర్మానం చేశారు. జీనేరెడ్డిపల్లి ఆవాస గ్రామాలైన హరిపురం, రాంపూర్, చౌడుపల్లికి ఐటీడీఏ మంజూరు చేసిన రూ.20 లక్షలతో మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు చేపడుతున్నట్లు సర్పంచి కేలేబు కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి సోమరాజు, ట్రాన్స్‌కో లైన్‌మెన్ భాస్కరరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హారికకు జ్ఞాపిక అందజేస్తున్న పాఠశాల సిబ్బంది

రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీల్లో హారిక ప్రతిభ

ప్రజాశక్తి - రాజవొమ్మంగి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న తోలాటి హారిక రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబర్చి అవార్డు కైవసం చేసుకుంది. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎం.గోపాలకృష్ణ మాట్లాడుతూ ఇటీవల అమలాపురంలో క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం పోటీల్లో తోలాటి హారిక టాప్ టెన్‌లో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా హారికను, శిక్షణ ఇచ్చిన చిత్రలేఖనం ఉపాధ్యాయుడు ఎం.కొండబాబును హెచ్ఎం గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. అనంతరం హారికకు ప్రశంస పత్రం జ్ఞాపకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సిహెచ్ వీరబాబు, సిబ్బంది సిహెచ్ శివకృష్ణ, సిహెచ్ సత్యనారాయణమూర్తి, ఎస్ అప్పారావు, జి సూర్యనారాయణ, పాల్ బాబు, ఉదయ్, జయలక్ష్మి, యేసుకుమారి, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

ఎసిబి వలలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మార్టిగేజ్ డీడ్ రిలీజ్ చేయడం కోసం ఒక వ్యక్తి నుంచి రూ.15 వేలు లంచం తీసుకుంటున్న క్రమంలో స్థానిక జగదాంబ జంక్షన్, సూపర్ బజార్ మార్కెట్‌లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కె.శ్రీనివాసులును, అతనికి సహకరించిన డాక్యుమెంట్ రైటర్ పి.వెంకటరావును, అసిస్టెంట్ డాక్యుమెంట్ రైటర్ ఎస్.లక్ష్మిలను ఎసిబి అధికారులు మంగళవారం వలపన్ని పట్టుకున్నారు. వారిని ఎసిబి స్టేషన్‌కు తరలించారు.